క్లుప్తంగా

వైభవంగా వసంతోత్సవం



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

దుమ్ముగూడెం: శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శుక్రవారం స్వామి వారికి వసంతోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి అనంతరం స్వామి వారికి తిరువీధి సేవను నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జి అనిల్ కుమార్, ముఖ్య అర్చకులు కారంపూడి కిరణ్ కుమార్ ఆచార్యులు, ప్రతాపురం భార్గవాచార్యులు, వెంకటాచార్యులు, రాజగోపాలాచార్యులు, నరసింహాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు విడుదల



ఫలితాలు విడుదల చేస్తున్న దృశ్యం

భద్రాచలంటౌన్: భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కళాశాల విద్యాశాఖ అధికార ప్రతినిధి డాక్టర్ చిన్నప్పయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ మిల్టన్ శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కళాశాల అటానమస్ సాధించటం గొప్ప విషయమని, తొలి ఫలితాలను ఎంతో కష్టపడి విడుదల చేసినందుకు అధ్యాపకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా.పద్మ, వైస్ ప్రిన్సిపాల్ హవీలా, శ్రీను, హిమజ, బూసి రెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ కామేశ్వరరావు, తోటమల్ల బాలయోగి పాల్గొన్నారు.

జీఎస్ఎల్సీ ఆస్తులను కాపాడాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం కేంద్రంగా ఉన్న జీఎస్ఎల్సీ సొసైటీ ఆస్తులను నిబంధనలకు వ్యతిరేకంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అక్రమంగా అమ్మకాలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి ఆస్తులను కాపాడి ఆదుకోవాలని జీఎస్ఎల్సీ మాజీ కోశాధికారి జకరయ్య, జీఎస్ఎల్సీ వ్యవస్థాపకుల సతీమణి శ్యామల రాణి, కూతురు ధనలక్ష్మి కోరారు. ఈ మేరకు పట్టణంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. జీఎస్ఎల్సీ సొసైటీకి చెందిన కోట్లాది రూపాయల విలువ చేసే భూములు, ఆస్తులను అక్రమంగా అమ్ముతున్నారని ఇది చట్ట విరుద్ధమన్నారు. సొసైటీ సభ్యులకు ఎవరికి తెలియకుండా కోట్లు విలువచేసే సొసైటీ ఆస్తులను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పేరుతో అమ్మకాలు చేస్తున్నందున ఎవరు కొనుగోలు చేయవద్దన్నారు. భద్రాచలం వాసులతో పాటు ఇతర ప్రాంతాలు వారు కూడా ఎవరు సొసైటీ ఆస్తులు కొనుగోలు చేయొద్దని, కొనుగోలు చేస్తే తీవ్రంగా నష్టపోతారన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

గుండాల: ఈనెల 15న మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేటలో నిర్వహించే ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి, టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్కే.ముక్తార్ పాషా స్మారక స్థూపావిష్కరణకు కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి అరెం నరేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాసారపు వెంకన్న, పర్శక రవి, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణన్న, మానాల ఉపేందర్, బానోత్ లాలు, వజ్జ యర్రయ్య, ఈసం సుధాకర్, దుగ్గి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బెదిరిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పంచాయతీలో ఆశీలు వసూలు చేస్తున్న ఆదివాసీ కాంట్రాక్టర్ పూనెం కృష్ణ దొరను బ్లాక్ మెయిల్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ భద్రాచలం ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక (జేఏసీ) ఆధ్వర్యంలో ఐటీడీఏ ఏపీఓ డేవిడ్ రాజ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు పూనెం వీరభద్రం మాట్లాడుతూ.. ఒక ఆదివాసీకి ఆశీల కాంట్రాక్టు దక్కడంపై జీర్ణించుకోలేక పనులు చేయనివ్వకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఐక్యవేదిక నాయకులు పాయం రవివర్మ, ముర్ల రమేష్ రెడ్డి, గుండు శరత్ బాబు, పూనెం నాగేశ్వరరావు, జగ్గా పుల్లయ్య, కోర్స చిన్న బాబు దొర తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ ఉన్నా.. లేనట్టే

ఎక్కడిపడితే అక్కడ చెత్త..
- రోడ్ల పక్కనే చెత్తకు నిప్పు.. పొగతో ఉక్కిరిబిక్కిరి
- మరుగునపడిన కంపోస్ట్ ఎరువు తయారీ
- పట్టించుకోని అధికార యంత్రాంగం



ప్రధాన రహదారి పక్కన వేసి చెత్తాచెదారం

చర్ల: ఇంటింటా చెత్త సేకరించి వందశాతం పారిశుద్ధ్యం సాధించాలన్న లక్ష్యం నెరవేరేలా లేదు. గ్రామాల్లో సేకరించిన చెత్తను ఆరుబయట, ప్రధాన రహదార్ల పక్కన పడేయటంతో డంపింగ్‌యార్డులు ఉన్నా లేన్నట్టుగా నిరుపయోగంగా మారుతున్నాయి. అదేవిధంగా పడేసిన చెత్తకు నిప్పు పెడుతుండడంతో దుర్గంధం వెదజల్లుతుండడంతో పాటు పొగతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇలా రోడ్ల పక్కన చెత్తను వేస్తూ నిప్పుపెడుతూ ప్రజల ఆరోగ్యానికి హానీ కలిగిస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

పొగతో తప్పని తిప్పలు...
వర్మీ కంపోస్టు షెడ్లలో చెత్తను వేరు చేయడం, ఎరువులు తయారు చేయడం వంటి పనులు చేపట్టకపోతుండడంతో పంచాయతీల్లో సేకరించిన చెత్తతో పాటు ప్లాస్టిక్ వస్తువులు, తదితర వ్యర్థాలను అన్నింటినీ ఆరుబయటే తగులబెడుతున్నారు. ఇలా చెత్తకు నిప్పుపెట్టడంతో వచ్చే పొగతో ఆయా మార్గాల వెంట ప్రయాణాలు సాగించే వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కుళ్లిన వ్యర్థాలు కాలిపోవడంతో వచ్చే వాసనను భరించలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపింగ్‌యార్డ్‌ల్లోనే చెత్తను వేసి, ఎరువుల తయారీకి చెత్తను వినియోగించాలని కోరుతున్నారు.

నీరుగారుతున్న లక్ష్యం..

పల్లెలు, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పంచాయతీల ఆదాయాన్ని పెంచాలన్న లక్ష్యంతో ఒక్కోదానికి రూ.2.50 లక్షల చొప్పున ఏర్పాటు చేసిన వర్మీ కంపోస్టు సెగ్రిగేషన్ షెడ్లు మండలవ్యాప్తంగా నిరుపయోగంగా ఉన్నాయి. సేకరించిన చెత్తను సెగ్రిగేషన్ షెడ్లలో వేరు చేసి ఎరువు తయారు చేసి అమ్మాలని ప్రభుత్వం నిర్ణయించగా అవకాశాలున్నప్పటికీ వాటిని వినియోగించకపోవడంతో ప్రభుత్వానికి వీటి ద్వారా వచ్చే ఆదాయం కోల్పోవాల్సి వస్తోంది. ఎరువుల తయారీకి సంబంధించి వ్యవసాయశాఖ, పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో అవి నిరాదరణకు గురవుతుండగా లక్ష్యం నీరుగారిపోతోంది.



ఆంజనేయపురం శివారులో నిరుపయోగంగా వదిలేసిన డంపింగ్ షెడ్డు

నిప్పు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలి



చెత్తను రోడ్ల పక్కన వేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి. రోడ్ల ప్రక్కన చెత్త వేయడంతో అది కుళ్లి దుర్గంధాన్ని వెదజల్లుతోంది. దీంతో ఆయా మార్గాల గుండా వెళ్లాలంటే ఇబ్బందికరంగా ఉంటోంది.

– ఎం.ఆనంద్‌కుమార్, తేగడ

వినియోగంలోకి తీసుకురావాలి



లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన డంపింగ్ షెడ్లు, వర్మీకంపోస్టు షెడ్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. చెత్త వేసేందుకు ప్రత్యేకంగా షెడ్లు నిర్మించినప్పటికీ వాటిని వినియోగంలోకి తీసుకురాకుండా నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు.

– ఎస్.కోటేశ్వరరావు, కుదునూరు

రైతులకు అన్ని విధాల సహకారం

- ఎమ్మెల్యే ఆదినారాయణ

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ): రైతులకు అన్ని విధాల సహకారం అందిస్తున్నామని, కాంగ్రెస్‌ది రైతు పక్షపాత ప్రభుత్వమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని రాజాపురం శివారులో గుంపెన సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ధాన్యం కొనుగోళ్లను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం కొనుగోళ్లు వేగవంతంగా చేయాలని సూచించారు.

లబ్ధిదారుడి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం
మండలంలోని రాజాపురం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారులు మెండి యశోద ఇంట్లో ఎమ్మెల్యే ఆదినారాయణ అధికారులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. జిల్లా సహకార అధికారి ఖుర్షీద్, తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీఓ మహాలక్ష్మి, ఏఓ అనుష, కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకట్, వనమా గాంధీ, భీమిరెడ్డి వెంకట్రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కట్టా శివ, లాలయ్య, వేముల రమణ, సొసైటీ వైస్ చైర్మెన్ నల్లమోతు రమణ తదితరులు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోళ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే జారె, తదితరులు

ఆత్మరక్షణకు 'కరాటే' అవసరం
అశ్వారావుపేటరూరల్: ఆత్మరక్షణకు 'కరాటే' ఎంతో అవసరమని, కరాటేతో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని భీమునిగూడెంలోని గిరిజన బాలికల ఉన్నత ఆశ్రమ పాఠశాలలో కరాటే శిక్షణ ముగింపు కార్యక్రమంలో శిక్షణ పొందిన విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందించారు. హెచ్ఎం పద్మ, హరికృష్ణ, తెలంగాణ రాష్ట్ర కరాటే మాస్టర్ శేఖర్, కరాటే ట్రైనర్ గడ్డం వెంకన్నబాబు, సొసైటీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, మురళి, హరి, ఫణీ పాల్గొన్నారు.

వైభవంగా ముత్యాలమ్మతల్లి జాతర



బూర్గంపాడు: పూజలు చేస్తున్న మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే, కలెక్టర్

బూర్గంపాడు: సారపాక ముత్యాలమ్మపేటలోని ముత్యాలమ్మతల్లి ఆలయంలో జాతర రెండవ రోజు ఘనంగా సాగింది. శుక్రవారం కుంకుమ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శుక్రవారం జాతరలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు.

మంత్రి పొంగులేటికి వినతులు
అశ్వాపురం: అశ్వాపురం మండలంలో శుక్రవారం పర్యటించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని గరిబడ్డు క్రాస్ రోడ్డు వద్ద రామచంద్రాపురం గ్రామస్తులు కలిశారు. గ్రామంలోని గ్రామకంఠం భూమిపై నెలకొన్న వివాదంపై విన్నవించగా విచారణ చేపట్టాలని కలెక్టర్‌కు మంత్రి సూచించారు. అలాగే, బీజీ కొత్తూరు పర్యటన సందర్భంగా సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌస్ నిర్మాణ సమయాన బ్లాస్టింగ్‌తో ఇండ్లు దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మాజీ ఎంపీటీసీ కమటం నరేష్, కొల్లు ఉప్పల్‌రెడ్డి ఆధ్వరఆయన వినతిపత్రం అందజేశారు. అలాగే, మండలంలోని పలు సమస్యలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య మంత్రి దృష్టి తీసుకెళ్లారు.

రజతోత్సవ సభను జయప్రదం చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న కాంతారావు, తదితరులు

మణుగూరు రూరల్: ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను జయప్రదం చేయాలని ముద్రించిన వాల్‌పోస్టర్లను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు స్థానిక తెలంగాణ భవన్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభకు కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పోశం నర్సింహారావు, బీఆర్ఎస్ మండల, పట్టణ కన్వీనర్లు కుర్రి నాగేశ్వరరావు, కుంటా లక్ష్మణ్, నాయకులు రమేష్, వట్టం రాంబాబు, శ్రీనివాస్, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, ముద్దంగుల కృష్ణ, అక్కి నర్సింహారావు, సురేష్, రవిప్రసాద్, గుర్రం సృజన్, రంజిత్, యేశాప్, రాహుల్, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం



కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

ములకలపల్లి: ములకలపల్లిలో ఉమా పృథ్వీ రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి విస్సావజ్జుల సురేశ్‌శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు చేశారు. కొత్తగూడెంకు చెందిన రాధాకృష్ణశర్మ అయ్యగారి బృందంచే ఉమాదేవి, రామలింగేశ్వర స్వామి కల్యాణాన్ని కన్నుల పండుగగా జరిపించారు. భారీగా భక్తులు హాజరుకాగా అన్నదానం ఏర్పాటు చేశారు. కమిటీ అధ్యక్షుడు నరాటి ప్రసాద్, సభ్యులు బండి కొమరయ్య, కొడుమూరి వీర గోపాల్ తదితరులు ఉన్నారు.

కొలతలతో సంబంధం లేకుండా కూలి ఇవ్వాలి

ములకలపల్లి: ఉపాధి హామీ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా రోజుకు రూ.500 కూలి చెల్లించాలని తెలంగాణా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. మండలపరిధిలోని ఒడ్డు రామవరం, వీకే, రామవరం గ్రామశివార్లలో చేపడుతున్న ఉపాధి పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. పని ప్రదేశాల్లో అన్ని వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ రాంబాబు, మండల కార్యదర్శి మాలోతు రావూజా, నాయకులు వెంకటేశ్వర్లు, అమల జగ్గ, హేమాని తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు బ్రహ్మకమలం మొక్క



మొక్క అందజేస్తున్న దృశ్యం

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణానికి చెందిన లయన్ డాక్టర్ గోళ్ల భూపతిరావు, లయన్ వేగి సూర్యనారాయణ కలెక్టర్ జితేష్ వి.పాటిల్‌కు బ్రహ్మకమలం మొక్కను శుక్రవారం అందజేశారు. కలెక్టరేట్‌లో ఆయన్ను కలిసి భద్రాచలంలో గ్రీన్ భద్రాద్రి చేస్తున్న పర్యావరణ కార్యక్రమాలను వివరించారు. డాక్టర్ ఎస్ఎల్.కాంతారావు, సంజీవరావు, కామేశ్వరరావు, ఆదినారాయణ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అశ్వారావుపేటరూరల్: మండల పరిధిలోని వినాయకపురం, నారాయణపురం, గంగారం సబ్‌స్టేషన్ల పరిధిలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈఈ సంతోష్ తెలిపారు. అశ్వారావుపేటలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

దందాలు చేసేవారికి కొమ్ముకాయొద్దు

- ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్

భద్రాచలంటౌన్: ఆక్రమాలు చేసే వారికి దూరంగా ఉండి శాంతి భద్రతలను కాపాడాలని, విధులపై అప్రమత్తంగా ఉండి మత్తుపదార్థాలు, ఇసుక, మట్టి దందాలు చేసే వారికి కొమ్ముకాయకుండా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భద్రాచలం ఏఎస్పీ సిబ్బందికి సూచించారు. పట్టణ సీఐని ఏసీబీ అధికారులు అరెస్ట్ చేసిన నేపథ్యంలో స్థానిక ఏఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సిబ్బందితో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. సూచించారు. అలాగే చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని, ప్రతీ వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేసి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహించిన, ఆరోపణలు వచ్చిన శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తాగునీరు, పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టాలి



మాట్లాడుతున్న సంజీవరావు

చంద్రుగొండ : తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయా శాఖాధికారులకు మండల ప్రత్యేక అధికారి సంజీవరావు, ఎంపీడీఓ బయ్యారపు అశోక్ సూచించారు. ఈ మేరకు వచ్చే ఏడాది 2025–26కు సంబంధించి ఆర్థిక ప్రణాళికపై ఎంపీపీ కార్యాలయ ఆవరణలో వివిధ శాఖాధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 14 వరకు రాజీవ్ యువవికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు సమయం ఉందన్నారు. ఆన్‌లైన్‌లో చేసుకున్న దరఖాస్తు జిరాక్స్ కాపీలను ఎంపీడీఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'గావ్ చలో-బస్తీ చలో'

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో 'గావ్ చలో –బస్తీ చలో' కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న గోదావరి మాత విగ్రహానికి రంగులు వేసి, పరిసరాలను శుభ్రం చేశారు. పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ యువతను చైతన్యవంతం చేయడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా ముందుకు తీసుకెళ్తామన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్, నిడదవోలు నాగబాబు, శ్రీనివాస్, రాంమోహన్ రావు, నిఖిల్, సాయిలక్ష్మణ్, హరీష్, అజయ్ నాయుడు ఉన్నారు.



పారిశుద్ధ్య కార్యక్రమంలో నాయకులు

అంగన్‌వాడీల్లో 'పోషణ్‌పక్వాడ్'



అశ్వారావుపేటరూరల్: అవగాహన ర్యాలీ..



అన్నపురెడ్డిపల్లి(చంద్రుగొండ): సీమంతం వేడుక..



ములకలపల్లి: జగన్నాథపురం సెక్టార్‌లో..

అన్నపురెడ్డిపల్లి (చంద్రుగొండ): గర్భిణులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ సలోని సూచించారు. మండలంలోని ఎర్రగుంట సెక్టార్ పెద్దిరెడ్డిగూడెం 1లో పోషణపక్షం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. గర్భిణులు, చిన్నపిల్లల తల్లులు తీసుకోవాలని ఆహారంతోపాటు ఆరోగ్య సూత్రాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది జీ అరుణ, పుష్పలత, జ్యోతి, సుజాత, శ్రీదేవి, వాణి, పుష్ప పాల్గొన్నారు.

ములకలపల్లి: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మండలవ్యాప్తంగా 'పోషణ్‌పక్వాడ్' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పొగళ్లపల్లి సెక్టార్‌లోని రింగిరెడ్డిపల్లి, ములకలపల్లి సెక్టార్‌లోని మంగపేట, జగన్నాథపురం సెక్టార్‌లోని ఎస్సీ కాలనీ సెంటర్, రాచన్నగూడెం జీపీలోని జిన్నెలగూడెం గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సామూహిక సీమంతాలు చేశారు. ఐసీడీఎస్ దమ్మపేట క్లస్టర్ సీడీపీఓ హేమసత్య, ఏసీడీపీఓ సీత, సూపర్‌వైజర్లు జ్ఞానసుందరి, బి.సామ్రాజ్యం, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు ఆయాలు పాల్గొన్నారు.

అశ్వారావుపేటరూరల్: మున్సిపాలిటీ పరిధిలోని కొత్త పేరాయిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో పోషణపక్షంలో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో చిరుధాన్యాలతో తయారీ చేసిన పలు రకాల పోషకాహారాన్ని ప్రదర్శించి, వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో ముత్తమ్మ, సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, బ్లాక్ కో ఆర్డినేటర్ శ్రీకాంత్, మరియమ్మ, రమణ, రాజేశ్వరి పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతి బాపూలే జయంతి

సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి బాపూలే జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. పూలే ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



కరకగూడెం: అశ్వాపురంపాడు గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశంలో..



దమ్మపేట : సాంఘిక సంక్షేమ గురుకులంలో..



భద్రాచలంటౌన్: నివాళులర్పిస్తున్న నాయకులు



బూర్గంపాడు: సారపాకలో..



చర్ల: నివాళులర్పిస్తున్న బీఎస్పీ నాయకులు



దుమ్ముగూడెం:ములకపాడులో..



మణుగూరు రూరల్: నివాళులర్పిస్తున్న బౌద్ధ అభిమానులు



అశ్వారావుపేటరూరల్: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు